# వాస్తవం

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఆదివారం

15.02.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి







# పాక్ కాస్కో.. భారత్‌తో కీలక పోరు

## ఓపెనర్ అభిషేక్ ఫిట్ !

**కొలంబో:** టీ20 ప్రపంచకప్‌లో భారత్, పాకిస్థాన్ పోరుపై కమ్ముకున్న నీలిమేఘాలు చెదిరిపోయాయి. అసలు మ్యాచ్ జరుగుతుందా లేదా అన్న అనుమానాలను పటాపంచలు చేస్తూ చిరకాల ప్రత్యర్థులు సమరానికి సిద్ధమయ్యాయి. ఆదివారం కొలంబో వేదికగా ఇరు జట్ల మధ్య రసవత్తర పోరు జరుగనుంది. మెగాటోర్నీలో ఇప్పటికే చెరో రెండు విజయాలు సాధించి గ్రూపు-ఏలో తొలి రెండు స్థానాల్లో కొనసాగుతున్నాయి. మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో గెలువడం ద్వారా సూపర్-8 బెర్తులు ఖరారు కానున్నాయి. ఈ నేపథ్యంలో ప్రతీ మ్యాచ్ కీలకం కానుంది.టీమ్ఇండియా డాషింగ్ ఓపెనర్ అభిషేక్‌శర్మ..పాక్‌తో పోరులో ఆడటం ఖాయంగా కనిపిస్తున్నది. కడుపులో నొప్పి కారణంగా నమీబియాతో మ్యాచ్‌కు దూరమైన అభిషేక్..శనివారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో చాలాసేపు బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు. షాహిన్ షా అఫ్రిదీ, నసీమ్ షా లాంటి పేసర్లను దీటుగా ఎదుర్కొనేందుకు అభిషేక్ లాంటి హార్డ్‌హిట్టర్ టీమ్ఇండియాకు కచ్చితంగా కావాల్సిన పరిస్థితి నెలకొన్నది. దీనికి తోడు ఈ పంజాబీ బ్యాటర్ సూపర్‌ఫామ్‌మీదుండటం మనకు కలిసి రానుంది. ఆదిలోనే పాక్ బౌలర్ల ఆత్మైస్థైర్యాన్ని దెబ్బతీస్తూ అభిషేక్ బ్యాటు ఝులిపిస్తే టీమ్ఇండియా భారీ స్కోరుకు బాటలు పడ్డట్లే. మరో ఎండ్‌లో ఇషాన్‌కిషన్ ఆకాశమే హద్దుగా చెలరేగుతుండటం లాభించనుంది. అభిషేక్, కిషన్ విజృంభిస్తే పాక్ బౌలర్లకు చుక్కలు కనిపించడం ఖాయం. అభిషేక్‌కు బెర్తు ఖాయమైతే..శాంసన్ తన స్థానాన్ని వదులుకోవాల్సి వస్తుంది.



# పాక్‌తో
# సింధు జలాల ఒప్పందం రద్దు

## త్వరలోనే ప్రారంభం కానున్న వులార్ బ్యారేజ్ నిర్మాణం

జమ్మూ-కాశ్మీర్ ప్రాంతంలోని జీలం నదిపై నాలుగు దశాబ్దాలుగా నిలిచిపోయిన వులార్ బ్యారేజ్ నిర్మాణం త్వరలోనే ప్రారంభం కానుంది. పాకిస్తాన్‌తో సింధు జలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసుకున్న నేపథ్యంలో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ఉన్న అడ్డంకులు తొలగిపోయాయి. దీంతో ఇక ప్రాజెక్టును తిరిగి ప్రారంభించే చర్యలు మొదలయ్యాయి. పహల్గాంపై పాక్ ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో పాకిస్తాన్‌తో ఉన్న సింధు జలాల ఒప్పందాన్ని ఇండియా గత ఏడాది రద్దు చేసుకుంది. ప్రపంచ బ్యాంకు సూచన మేరకు 1960లలో ఇరు దేశాల మధ్య కుదుర్చుకున్న ఒప్పందాన్ని రద్దు చేస్తున్నట్లు భారత్ గతేడాది ప్రకటించింది.దీంతో మన దేశం నుంచి పాకిస్తాన్ వెళ్లే నదులకు సంబంధించిన ప్రాజెక్టుల్ని నిరభ్యంతరంగా ప్రారంభించవచ్చు. గతంలో ఈ ప్రాజెక్టుల్ని చేపడితే నాటి ఒప్పందాన్ని సాకుగా చూపి పాక్ అడ్డుపడేది. దీంతో భారత సరిహద్దు, జమ్మూ-కాశ్మీర్ ప్రాంతంలోని జీలం, చీనాబ్, సింధు వంటి నదుల పరిధిలో పలు ప్రాజెక్టులు ఆగిపోయాయి. అయితే, ఒప్పందం రద్దు నిర్ణయం ఇండియాకు భారీ ప్రయోజనం కలిగిస్తోంది. ఒప్పందం రద్దు కావడంతో దశాబ్దాలుగా ఆగిపోయిన ప్రాజెక్టులకు ఇప్పుడు మోక్షం కలుగుతోంది. ఈ నేపథ్యంలో జీలం నదిపై నిర్మించ తలపెట్టిన వులార్ బ్యారేజ్‌ను జమ్మూ-కాశ్మీర్ ప్రభుత్వం ప్రారంభించబోతుంది. ఈ ప్రాజెక్టు ద్వారా నది నీటిని నిల్వ చేసి, ఈ ప్రాంత వ్యవసాయం, తాగునీరు, విద్యుత్ ఉత్పత్తి వంటి అవసరాలకు వాడుతారు.1980లలో ప్రారంభించిన వులార్ బ్యారేజ్ ప్రాజెక్టును 1987లో పాక్ ఒత్తిడితో నిలిపివేశారు. ఆ తర్వాత పలుమార్లు ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభించినప్పటికీ పాక్‌తో సింధు జలాల ఒప్పందం వల్ల ముందుకు కదల్లేదు. చివరగా 2012లో ఈ పనులు నిలిచిపోయాయి. అప్పట్లో పాక్ తీవ్రవాదులు ఈ అంశంపై హెచ్చరికలు జారీ చేశారు. ఇక్కడ నిర్మాణం చేపడితే కూల్చివేస్తామని హెచ్చరించడంతో కార్మికుల భద్రతరీత్యా నిలిపివేశారు. అయితే, ఈ ప్రాజెక్టును ఇప్పుడు తిరిగి ప్రారంభించేందుకు జమ్మూ-కాశ్మీర్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నాయి. ఈ అంశాన్ని జమ్మూ-కాశ్మీర్ సీఎం ఒమర్



అబ్దుల్లా ఇటీవలే ప్రకటించారు.త్వరలోనే తిరిగి పనులు మొదలయ్యే అవకాశం ఉంది. ఇదే జరిగితే ఈ ప్రాంతంలో ఏడాదంతా నీటి కొరత ఉండదు. అలాగే స్థానికులకు నిర్మాణ పరంగా ఉపాధి అవకాశాలు దొరుకుతాయి. ఇప్పటికే ఈ ప్రాంతంలో హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టులు కూడా ప్రారంభమయ్యాయి.

# జడ్జిలు
# పరిమితులు తెలుసుకోవాలి

### వాళ్లు పరిపూర్ణంగా కనిపించే ప్రయత్నం వల్లే న్యాయ వ్యవస్థ బలహీనం: సీజేఐ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** న్యాయమూర్తులు అసంపూర్ణులుగా ఉంటే న్యాయ వ్యవస్థ ఇబ్బంది పడదని, అయితే వారు పరిపూర్ణులుగా కనిపించడానికి ప్రయత్నించినప్పుడు మాత్రం అది ఇబ్బంది పడుతుందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. కామన్‌వెల్త్ దేశాల్లో న్యాయ విద్య, న్యాయవాదులు, న్యాయమూర్తులను అనుసంధానించడానికి ఒక సంస్థను సృష్టించాలని ఆయన సూచించారు. శుక్రవారం రాత్రి ఢిల్లీలో జరిగిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయమూర్తులు కేవలం గత తీర్పుల ఆధారంగానే వ్యహరించకూడదని, వాటిని అర్థం చేసుకుని ప్రస్తుత పరిస్థితులకు వాటిని ఎలా అన్వయించుకోవాలో తెలుసుకుని తీర్పు ఇవ్వాలన్నారు.గతంలో న్యాయ వ్యవస్థలో పేరొందిన వ్యక్తులంతా తమ అసంపూర్ణ త్వాన్ని ఒప్పుకొన్నారని, తమ పరిమి తులు గుర్తించారని, తప్పులు జరగడానికి గల అ వకాశాలను అంగీకరించారని, నేర్చుకోవడానికి సంసిద్ధత తెలిపారని అంటూ ఇది ప్రస్తుతమున్న వారందరికీ వర్తిస్తుందని అన్నారు. వినయం అనేది వ్యక్తిగత లక్షణం కాదని, అది వృత్తికి రక్షణ కవచమని, దీనిని ప్రతి న్యాయాధికారికీ బోధించాలని అన్నారు. న్యాయమూర్తులు తమ పరిమితులను అర్థం చేసుకోవాలని, తప్పులు జరుగకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎందుకంటే చట్టం అనేది సమాజంతో పరిణామం చెందే ఒక శక్తిమంతమైన వ్యవస్థ అని సీజేఐ పేర్కొన్నారు.


సీనియర్ జర్నలిస్ట్
మానసాని కృష్ణా రెడ్డి
సంపాదకత్వం,సారథ్యంలో
నీతిని వీడకుండా
నిజాన్ని కప్పిపుచ్చకుండా
ఉన్నది ఉన్నట్లుగా
5యేండ్లుగా
నిరాటకంగా వెలువడుతూ
రెండు తెలుగు రాష్ట్రాల్లో
అశేష పాఠాకాదరణ పొందిన
నిఖార్సయిన
తెలుగు డిజిటల్ దినపత్రిక
వాస్తవం మీడియాకు
ఖాళీల మేర విలేకర్లు కావలెను

విలేకర్లు కావలెను




వివరాలకు..
9618616110
8074124190

వాస్తవం
డెయిలీ.ఇన్
ఉన్నది ఉన్నట్లుగా
డిజిటల్ పత్రిక


# సీపీఐ, కాంగ్రెస్.. చెరో రెండున్నరేళ్లు

## 'కొత్తగూడెం'పై ఒప్పందం

**కొత్తగూడెం, ఫిబ్రవరి 14 :** కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పీఠంపై ఉత్కంఠ వీడింది. చెరో రెండున్నరేళ్లు మేయర్ పదవిని పంచుకోవాలని సీపీఐ, కాంగ్రెస్ అవగాహనకు వచ్చాయి. సీఎం రేవంత్‌రెడ్డితో సీపీఐ నేతల భేటీ అనంతరం దీనిపై స్పష్టత వచ్చింది. తొలి రెండున్నరేళ్లు సీపీఐ మేయర్, కాంగ్రెస్ డిప్యూటీ మేయర్ పదవులు తీసుకోనుండగా.. తర్వాతి రెండున్నరేళ్లు కాంగ్రెస్ మేయర్, సీపీఐ డిప్యూటీ మేయర్ పదవులను తీసుకునేలా ఒప్పందం కుదిరినట్టు ఆ పార్టీల నేతలు వెల్లడించారు.కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ పదవి ఎస్టీ జనరల్‌కు రిజర్వు అయింది. ఈ మేరకు సీపీఐకి చెందిన ఎస్టీ కార్పొరేటర్‌కు మేయర్ పదవి దక్కనుంది. సీపీఐకి ముగ్గురు ఎస్టీ కా




ర్పొరేటర్లు మూడ్ గణేశ్, సునావత్ శ్యామల, బాణోత్ కళావతి ఉన్నారు. వీరిలో సుజాతనగర్ డివిజన్‌కు చెందిన గణేశ్‌కు మేయర్ పీఠం దక్కే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతోంది.

# 'ఈశాన్యం'లో
# తొలి ఎమర్జెన్సీ ల్యాండింగ్ షురూ

### ఎన్నికలకు సిద్ధంగా ఉన్న అస్సాంలో పలు అభివృద్ధి పనులకు మోదీ ప్రారంభోత్సవం

**మోరన్, ఫిబ్రవరి 14:** ఎన్నికలకు సిద్ధంగా ఉన్న అస్సాం రాష్ట్రంలో ప్రధాని నరేంద్ర మోదీ శనివారం పర్యటించారు. డిబ్రూగఢ్-మోరన్ జాతీయ రహదారిపై నిర్మించిన అత్యవసర రహదారిపై సీ-130జె ఆయన ప్రయాణించిన విమానం ల్యాండింగ్ కావడంతో ఈశాన్య భారతంలో తొలి ఎమర్జెన్సీ ల్యాండింగ్ సౌకర్యం (ఈఎల్ఎఫ్) ప్రారంభమైంది. సాధారణంగా భారీ వాహనాలు ప్రయాణించే ఈ హైవేపై 4.2 కి.మీ విస్తీర్ణాన్ని ఇప్పుడు విపత్తులు లేదా ఆకస్మిక పరిస్థితులలో సాయుధ దళాలకు అత్యవసర ల్యాండింగ్ స్ట్రీప్‌గా ఉపయోగపడేలా అప్‌గ్రేడ్ చేశారు. 2021లో రూ. 98.86 కోట్లతో రూపొందించిన నాలుగు లేన్‌ల ఈఎల్ఎఫ్ ప్రాజెక్టు సైనిక, పౌర విమానాల ల్యాండింగ్‌లు, టేకాఫ్‌లకు ఉపయోగపడేలా భారత వైమానిక దళ సమన్వయంతో నిర్మించారు.



ఈ సందర్భంగా ఎయిర్ ఫోర్స్ నిర్వహించిన 20 ఎయిర్‌షోలో హైవేపై విమానాల ల్యాండింగ్, టేకాఫ్, ఇతర విన్యాసాలను ప్రదర్శించారు. బ్రహ్మపుత్ర నదిపై నిర్మించిన ఆరు లేన్ల వంతెనను, ఒక ఐఐఎంను, ఒక డాటా సెంటర్‌ను మోదీ తన పర్యటనలో భాగంగా ప్రారంభించారు.

### ప్రతి తండాలో 15న సంత్ సేవాలాల్ మహారాజ్

# 287వ జయంతిని ఘనంగా నిర్వహించాలి

కోటపల్లి మండల ఎల్ హెచ్ పి ఎస్ యూత్ అధ్యక్షుడు బాపు నాయక్

వాస్తవం : చెన్నూర్ ఆర్సి

బంజారా ఆరాధ్య దైవం ఆధ్యాత్మిక గురువు సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలను మంచి ర్యాల జిల్లాలోని ప్రతి తాండలో ఫిబ్ర వరి 15న ఘనం గా నిర్వహించాలి కోటపల్లి మండల ఎల్ హెచ్ పి ఎస్ యూత్ అధ్యక్షులు బాపు నాయక్ పి లుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ బంజారా సమాజం లోని ప్రజల్లో నెలకొన్న మూఢనమ్మ కాలను తొలగించి వారిని చైతన్యవం తులు చేసేందుకు సేవలాల్ మహా రాజ్ తన జీవితాన్ని అంకితం చేశా రని చూపిన మార్గం నేటి తరానికి ఎంతో ఆదర్శనీయమని పేర్కొన్నారు జం తు జలాలను పూర్తిగా ఆపాలని ప్రాణికోటిపై జాలి చూపాలని సేవ లాల్ మహారాజ్ బోధించారుమద్యం మా సం వంటి అలవాట్లు దూరంగా ఉండాలని ఆరోగ్యవంతమైన జీవనం కలపాలని సూచించారు అడవులను జంతువులను కాపాడుకోవాలని పక్ర తిని ప్రేమించడమే నిజమైన భక్తి చా టి చెప్పారు దొంగతనం వంటి సాం ఘిక కార్యకలపాలకు దూరంగా బం జారా సమాజానికి దిశా నిర్దశనం చేశారు మహోన్నతమైన ఆశయాలతో సమాజానికి నడిపించిన సేవలాల్



మహారాజ్ జయంతిని ప్రతి జిల్లాలో ని ప్రతి తండాలో భక్తిశ్రద్ధలతో నిర్వ హించి ఆయన ఆశయాలను స్మరిం చుకోవాలి కోటపల్లి మండల ఎల్ హెచ్.పి.ఎస్ యూత్ అధ్యక్షులు బా పు నాయక్ కోరారు.

# చేతిరాతలో రాష్ట్ర ఉత్తమ పాఠశాల

వాస్తవం : చందుర్తి

అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన లుసిడ చేతి రాతలో చందుర్తి మండల కేంద్రంలోని నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాల రెండవసారి కూడా ఉత్తమ పాఠ శాల అవార్డు పొందింది.గత డిసెంబర్ నెలలో అక్షర ఫౌండేషన్ అధినేత మీరజ్ మహమ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన చేతిరాత పరీక్షల్లో దాదాపు 30 వేల మం ది పిల్లలు పాల్గొనగా, నవత పాఠశాల నుండి 140 మంది పిల్లలు పరీక్షకు హాజరయ్యారు.అందులో నాలు గు సౌత్ ఇండియా సూపర్ స్టార్, 19 స్టేట్ అవార్డ్స్, 46 స్పార్క్ అవార్డ్స్, 65 సర్టిఫికెట్లు అవార్డ్స్ పొందడం జరిగింది.ఈ అవార్డుల ప్రధానోత్సవం హైదరాబాదులో ని గాంధీభవన్ ప్రకాశం హాల్ లో నిర్వహించగా ప్రొఫె సర్ కోదండరాం చేతుల మీదుగా అవార్డు అందుకు



న్నారు.గత ఏడాది తోపాటు ఈ ఏడాది వరుసగా రెం డుసార్లు రాష్ట్ర ఉత్తమ పాఠశాల అవార్డు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రొఫెసర్ కోదండరాం పాఠశాల ప్రధానో పాధ్యాయులు నాగరాజును ప్రశంసించారు.గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తున్నం దుకు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# నేటి నుంచి మల్లన్న ఉత్సవాలు

మొదటిరోజు బండ్ల ఊరేగింపు

రేపు మల్లన్న పరిణయం,అగ్నిగుండం తొక్కే వేడుక

మార్కుక్ : వాస్తవం

మండల పరిధిలోని నరసన్నపేట చేబర్తి గ్రామాల మధ్య వెలసిన మల్లన్న స్వామి ఉత్సవాలు నేటి నుంచి రెండు రో జుల పాటు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించనున్నట్లు మా జీ జెడ్పిటిసి ఎంబరి రామచంద్రం,నీరుగంటి బాలయ్య తెలి పారు.గ్రామీణ సాంప్రదాయాల ప్రతీకగా నిలిచే ఈ జాతరకు పరిసర గ్రామాల నుంచి వేలాదిమంది భక్తులు తరలివచ్చే అ వకాశముందని నిర్వాహకులు వెల్లడించారు. నేడు మల్లన్న స్వామి బండ్ల ఊరేగింపు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. ప్ర త్యేకంగా అలంకరించిన ఎద్దుబండ్లపై స్వామి విగ్రహాన్ని ఊరే గిస్తూ గ్రామమంతా ప్రదర్శన నిర్వహించనున్నారు.డప్పుల మో త,భక్తిగీతాల నడుమ గ్రామస్తులు హర్షధ్వానాలతో బండ్ల ఊ రేగింపు జరగనుంది. యాదవ సంఘం ఆధ్వర్యంలో యా ద వ కులం సంప్రదాయ రీతిలో పూజా కార్యక్రమాలు జరుగ నున్నాయి.రెండవ రోజు మల్లన్న పరిణయం కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా అగ్నిగుండం తొక్కే విశిష్ట ఆచారం భక్తులను ఆకట్టుకుంటుంది. తమ మొ క్కులు నెరవేరాలని ఆకాంక్షిస్తూ భక్తులు అగ్నిగుండం పై నడుస్తారు. ఈ వేడుకను దర్శించేందుకు చేబర్తి, ఎర్రవల్లి, గణేష్‌పల్లి, అంగడికిష్టాపూర్ తదితర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తారని నిర్వాహకులు తెలిపారు.జాతర సం దర్భంగా ప్రత్యేకంగా అన్నదాన కార్యక్రమాలు,భజన కార్యక్ర మాలు,సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్లు నిర్వాకులు తెలిపారు.భక్తులకు తాగునీరు,పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పిం



చేందుకు గ్రామ యాదవ కమిటీ చర్యలు తీసుకున్నట్లు వెల్ల డించారు. శాంతిభద్రతల కోసం పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేసినట్లు సమాచారం.నరసన్నపేట యాదవులు ప్రతీ ఏటా భక్తిశ్రద్ధలతో ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నారు. గ్రామీణ ఆచార సంప్రదాయాలకు ప్రతీకగా నిలి చే మల్లన్న జాతర ఈ ప్రాంతంలో ప్రత్యేక గుర్తింపును సంత రించుకుంది.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి ఆశీ స్సులు పొందాలని నిర్వాహకులు యాదవ సంఘం నాయ కులు పెద్ద గొల్ల నర్సింలు, వెంకటేష్, భూకల మల్లేశం, వెం కటేష్, ఐలయ్య, బాబు, యాదవ కుల సంఘం నాయకులు పిలుపునిచ్చారు.

### చాక్‌పీస్‌పై సూక్ష్మ శివలింగం తయారు చేసిన చిత్రకళ ఉపాధ్యాయుడు

వాస్తవం : కాటారం



మహాశివరాత్రి పండుగను పురస్కరించుకొని కాటారం మండల కేంద్రంలోని గిరి జన బాలుర కళాశాల చిత్ర కళ ఉపాధ్యాయుడు ఆడెపు రజనీకాంత్ వినూత్న ప్రతి భను ప్రదర్శించారు. కేవలం 1.3 సెంటీమీటర్ల ఎత్తు, 1.5 సెంటీమీటర్ల వెడల్పు ఉన్న శివలింగాన్ని చాక్‌పీస్‌పై గుండు పిన్ను సహాయంతో సుమారు గం టన్నర పాటు శ్రమించి తయారు చేసి మహాశివ రాత్రి శుభాకాంక్షలు తెలిపారు.ఇంతకుముందు శివరాత్రి సందర్భంగా 1.5 సెంటీమీటర్ల ఎత్తుతో 109 శివ లింగాలను చాక్‌పీసులతో రూపొందించారు. అలాగే ప్రపంచంలోని అతి చిన్న జాతీయ జెండాను తయారు చేసి క్రెడెన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో చోటు సంపా దించడం విశేషం. ఆయన ప్రతిభకు స్థానికులు అభి నందనలు తెలిపారు.

## షెడ్ నిర్మాణానికి భూమి పూజ



వాస్తవం : లక్ష్మణ చదా

నిర్మల్ జిల్లా లక్ష్మణచంద మండలంలోని కనకాపూర్ గ్రామంలో గల దుర్గమాత ఆలయంలో సీసీ ఫ్లోరింగ్ మరియు షెడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేయ డం జరిగింది.వాటి నిర్మాణానికి గత ప్రభుత్వ ఆయం లో అప్పటి దేవదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకర ణ్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రూ,,16.50 లక్షల నిధుల తో ఈరోజు భూమి పూజ చేయడం జరిగింది.ఈ కా ర్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ సింగం పెద్ద సాయన్న, సర్పంచ్ రాజ్యలక్ష్మీ వెంకటరాజు,మాజీ సర్పంచ్ మేకల రాజేందర్ యాదవ్,,ఉప సర్పంచ్ దూలం శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ చిన్న పోతన్న, వీడీసీ కోశాధికారి నర్సయ్య,పూసపత్రి సత్యనారాయణ, మేకల రాజేందర్,దుర్గమాత ఉత్సవ కమిటీ కోశాధికా రి గడ్డం రమేష్,మట్టేరి రమేష్,మేకల ముత్యం,నరేష్, మధుసుధన్,ఆలయ పూజారి సంతోష్ శర్మ,కాంట్రా టర్ ఉత్తమ్ తదితరులు పాల్గొన్నారు.

### గెలుపొందిన మున్సిపల్ కౌన్సిలర్‌కు సన్మానం



వాస్తవం : వేములవాడ

వేములవాడ మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డు కౌ న్సిలర్‌గా గెలిచిన ఏనుగు జ్యోతి-తిరుపతిరెడ్డిని శని వారం రాజన్న సిరిసిల్ల జిల్లా రెడ్డి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నరెడ్ల రాఘవరెడ్డి వేములవాడ మండల రజక సంఘం అధ్యక్షులు సన్మానించారు.గెలుపొందిన ఏనుగు జ్యోతిని అభినందిస్తు అభివృద్ధికి కృషి చేయా లని సూచించారు.మరిన్ని ఉన్నత పదవులు కైవసం చేసుకోవాలని ఆశీస్సులు అందించారు.

# సైనికుడు డాక్టర్ పెరుక రాజుకు విశ్వ సాహితీ ప్రశంసా పత్రం

వాస్తవం: చందుర్తి

జాతీయ సాహితీ,సాంస్కృతిక, సామాజిక సేవా సంస్థ విశ్వ సాహితీ కళా వేదిక ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన కవితల పోటీలో సైనికుడు ప్రముఖ జాతీయ కవి,రచయిత,అనువాదకుడు చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన డాక్టర్ పెరుక రాజు తన అక్షరా లతో గతి తప్పిన మానవత్వాన్ని ప్రతిబింబించారు.సమాజంలో పెరుగుతున్న స్వార్థం,కుళ్ళు,మోసం,అహంకారం వంటి వికృత స్వభావాలను వెలికితీసి, 'నేనే గొప్ప,నాదే ప్రతిభ" అని విర్రవీగే మనిషి అసలు రూపాన్ని లోకానికి చూపించారు. అటువంటి అనాగరికతను తొలగించి,సమాజానికి ఉపయోగపడే దిశగా అమూల్యమైన కవిత్వాన్ని ధాటిగా అందించారు.దాదాపు 400 మంది కవులు పాల్గొన్న ఈ పోటీలో అర్హతలు మెండుగా కలిగిన కవితలను జాగ్రత్తగా ఎంపిక చేశారు.అందులో టాప్ 20 కవితలను విజేతలుగా ప్రకటించారు. డాక్టర్ పెరుక రాజు మొదటి వరుసలో నిలిచినందుకు విశ్వసాహితీ కళావేదిక ప్రశంసాపత్రం అందజేసింది.ఈ సందర్భంగా సాహితీ అభిమానులు,పుట్టి



నూరు మిత్రులు,మై గిఫ్ట్ సభ్యులు, ప్రతినిధులు,ఆర్మీ మిత్రులు అందరు రాజుకు హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు.

# జాతరకు ముస్తాబైన దేవాలయాలు

**రామారం లో మూడు రోజుల పాటు ఉత్సవాలు**

**ఏర్పాట్లు పూర్తి చేసిన ఆలయ కమిటీ నిర్వాహకులు**

**వాస్తవం : దౌల్తాబాద్**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండలం రామారం, మంతూరు తదితర గ్రామాల్లో శివాలయాలు ఉత్సవ శోభతో ముస్తాబయ్యాయి.రామారం మహాదేవుని ఆలయంలో ఆదివారం మహాశివరాత్రి సందర్భంగా పంచామృత రుద్రాభిషేకం, ఉత్సవ విగ్రహాల ఊరేగింపు నిర్వహించనున్నారు. సోమవారం ఉదయం రుద్రహోమం అనంతరం పార్వతీ పరమేశ్వరుల కల్యాణాన్ని ఘనంగా జరపనున్నారు. మంగళవారం ఉదయం రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్, సర్పంచ్, పాలకవర్గ సభ్యులు తెలిపారు.మం తూరులో మల్లన్న కళ్యాణం..మహాశివరాత్రి సందర్భంగా మం తూరు గ్రామంలోని మల్లన్న గుట్ట ఆలయంలో శనివారం హో మం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆదివారం అభిషేకం నిర్వహించి, సాయంత్రం మల్లన్న కళ్యాణం, అన్నదాన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు.పార్థేశ్వరాలయంలో నేడు కళ్యాణ మహోత్సవంరాయపోల్ మండల కేంద్రంలోని శ్రీ ఉమా పార్థీవేశ్వర ఆలయంలో ఆదివారం ఉదయం 7 గంటల నుంచి స్వామివారికి పంచామృతాభిషేకం. పుష్పాలంకరణ.బిల్వార్చన.మంగళ హారతి. మంత్రపుష్పం. తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం స్వామివారి ఎదుర్కోలు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్ధరాత్రి ఒంటిగంట నుంచి ఉదయం 5 గంటల వరకు లింగోద్భవ కాలానికి పంచామృత అభిషేకం స్వామివారి అలంకరణ మంగళ హారతులు తదితర కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు.



# సింగరేణి క్లాసిక్ విజేతలకు ఏఎంసీ సన్మానం



**వాస్తవం : కాటారం**

యువతకు లభించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య అన్నారు. ఇటీవల ఉత్తర తెలంగాణ సింగరేణి క్లాసిక్ 75 కేజీల బాడీ బిల్డింగ్ పోటీలలో తృతీయ బహుమతి సాధించిన మరపాక సాగర్‌తో పాటు అప్రిసియేషన్ అవార్డు పొందిన గంట వంశీని ఏఎంసీ పాలకవర్గం శాలువాలతో సన్మానించి అభినందించింది.ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడుతూ..మారుమూల ప్రాంతమైన కాటారం హడల్ జిమ్ లో తక్కువ సమయంలో సాధన చేసి ప్రతిష్టాత్మక పోటీలో విజయం సాధించడం గర్వకారణమన్నారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో రాణించి కాటారంకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రానున్న పోటీలకు ఆర్థిక సహాయం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఇతర క్రీడాకారులు వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ బ్రాహ్మారెడ్డి, డైరెక్టర్లు శ్రీనివాస్, తిరుపతిరావు, రమేష్, ఇర్షాద్, రామకృష్ణ, సడవలీ, కార్యదర్శి షరీఫ్, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో వేగం పెంచాలి

**సిఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కె ఎస్ శ్రీనివాస్ రాజ్**

**భీమేశ్వర ఆలయంలో పూజలు**

**ఆర్టీసీ ఉచిత రవాణా బస్సు ప్రారంభం**

**పనులను జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి పరిశీలన**

**వాస్తవం : వేములవాడ**

వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ పనుల్లో వేగం పెంచాలని సిఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కె ఎస్ శ్రీనివాస్ రాజ్ ఆదేశించారు.శ్రీ భీమేశ్వర ఆలయంలో శనివారం స్వామివారిని దర్శించుకునేందుకు వేములవాడకు రాగా, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పుష్పగుచ్చం అందజేసి,స్వాగతం పలికారు.శ్రీ భీమేశ్వర ఆలయంలో అర్చకులు సిఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కె ఎస్ శ్రీనివాస్ రాజ్‌కు స్వస్తితో స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆయనకు అర్చకులు స్వామివారి ప్రసాదాన్ని అందజేసి, ఆశీర్వచనం అందించారు.ఆలయ విస్తరణ పనుల పరిశీలన రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను సిఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కె ఎస్ శ్రీనివాస్ రాజ్, జిల్లాఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా పనులకు సంబంధించిన ఫోటోలు పరిశీలించారు. పనులపై పలు సూచనలు చేశారు.

**ఉచిత బస్సు సర్వీసులు ప్రారంభం**

వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ నుంచి ఆలయం దాకా భక్తులను ఉచితంగా తరలించే ఆర్టీసీ బస్సులను సిఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కె ఎస్ శ్రీనివాస్ రాజ్, జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్‌తో కలిసి ప్రారంభించారు.

**ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి**

రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులను ఒక ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని సిఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కె ఎస్ శ్రీనివాస్ రాజ్ ఆదేశించారు. రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తో కలిసి ఆర్ అండ్ బి, ఆలయ అధికారులు, ఆర్కిటెక్ట్ మూర్తి, కాంట్రాక్టర్ తో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ప్రధాన ఆలయ విస్తరణ, ఇతర ప్రతి అభివృద్ధి పనికి సంబంధించి ఒక ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. పనుల్లో వేగం పెంచాలని, అవసరమైన పనివారి సంఖ్య మరింత పెంచాలని ఆదేశించారు. పనుల పురోగతిలో ఏమైనా ఇబ్బందులు ఎదురైతే వాటిని సమన్వయంతో పరిష్కరించాలని తెలిపారు. నాణ్యతతో పనులను పూర్తి చేయాలని సూచించారు. నూతన గోశాల నిర్మాణం, ఇతర అంశాలపై చర్చించారు. ఇప్పుడు ఉన్న గోశాలలో ఎన్ని కోడెలు ఉన్నాయని ఆరా తీశారు. వాటి సంరక్షణ



తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాజన్న ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు, బద్ది పోచమ్మ ఆలయ విస్తరణ, గుడి చెరువు బండ్ పార్క్ పనులపై సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస్ రాజ్ కు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఏర్పాటు చేసి వివరించారు.

ఈసమావేశంలో ఆర్అండ్ బి సీఈ రాజేశ్వర్, ఎస్ఈ రాములు, ఈఈ నరసింహాచారి, ఆలయ ఈఈ రాజేష్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతరకు భారీ బందోబస్తు

**సీసీ కెమెరాలతో కట్టుదిట్టమైన పర్యవేక్షణ**

వాస్తవం : వేములవాడ





వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయం శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజులపాటు నిర్వహించే మహాశివరాత్రి జాతర మహోత్సవానికి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతర సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ ప్రాంగణంతో పాటు పట్టణ కేంద్రంలోని కీలక ప్రాంతాల్లో మొత్తం 175 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేసి జాతర ప్రాంగణం, ట్రాఫిక్ రద్దీ, క్యూలైన్ లు, పార్కింగ్ ప్రదేశాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తిన వెంటనే కమాండ్ కంట్రోల్ నుండి వైర్లెస్ సెట్ ద్వారా సంబంధిత సిబ్బందికి సమాచారాన్ని చేరవేస్తున్నారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామి వారి దర్శనం చేసుకునేలా, అలాగే అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు. జాతర మహోత్సవం బందోబస్తు ఏర్పాట్లపై రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే శనివారం పర్యవేక్షించారు. జాతర మహోత్సవంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేపట్ట చర్యలపై పోలీసు అధికారులకు, సిబ్బందికి సూచనలు జారీ చేశారు.

# క్రికెట్ టోర్నీ విజేత నల్లూర్

విజేత జట్టుకు షీల్డ్ అందజేస్తున్న ఎస్ఐ కె.కిరణ్ పాల్



వాస్తవం :ముప్కాల్

గత నాలుగు రోజులుగా ముప్కాల్ మండల కేంద్రంలో కొనసాగుతున్న అఖిల్ స్మారక క్రికెట్ పోటీలు శనివారం రోజుతో ముగిసినట్లు క్రికెట్ నిర్వాహకులు తెలిపారు. ముగింపు కార్యక్రమంలో ముఖ్యతిథిగా ఎస్సై కిరణ్ పాల్ పాల్గొని క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. మొత్తం 20 జట్లు పాల్గొనగా నల్లూర్ జట్టు విజేతగా నిలిచిందని అన్నారు. విజేతకు రూ.10 వేల నగదుతో పాటు షీల్డ్‌ను,రన్నర్‌గా నిలిచిన దూదిగాం జట్టుకు రూ.5 వేల రూపాయల నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నాయకుడు సంతోష్, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు జోగు సంగీత, గ్రామ పెద్దలు నర్సింగ్ దాస్,వెంకట్ రెడ్డి,భారత్ యూత్ సభ్యులు సతీశ్, మాయూర్,మనీష్,నవీన్,ముజ్జు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాస కల్యాణోత్సవం

వాస్తవం : దౌల్తాబాద్





దౌల్తాబాద్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతినెల రెండవ శనివారం నిర్వహించే మాస కల్యాణోత్సవాన్ని శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలు, శాస్త్రోక్త విధానాలతో స్వామివారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. ప్రత్యేక పూజలు, అర్చనలు, విశేష నైవేద్యాలతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి, పుష్పాలంకరణతో ఆలయాన్ని సుందరంగా ముస్తాబు చేశారు. అనంతరం పల్లకి సేవను నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమాలను ఆలయ పూజారి వెంకటేశం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణోత్సవ కార్యక్రమంలో చేగుంట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు పబ్బ పద్మ-శ్రీనివాస్, లావణ్య-మల్లికార్జున్ దంపతులు ప్రత్యేక అతిథులుగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకుని కల్యాణోత్సవాన్ని దర్శించి స్వామి వారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులకు ప్రసాద భోజనం అందజేయగా,గ్రామ ప్రజలు,ఆర్యవైశ్య సంఘ సభ్యులు, యువకులు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ప్రతి నెల రెండవ శనివారం మాస కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్నామని, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృప పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య



వాస్తవం : కోనరావుపేట

అనారోగ్యంతో బాధపడుతూ చికిత్సలు చేయించినప్పటికీ కుదపడ కాలేకకోనరావుపేట మండల కేంద్రానికి చెందిన పని శంకర్ అలియాస్ బాబు (54) శనివారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బీపీ షుగర్,తల తిరగడం వంటి నరాలకు సంబంధించిన వ్యాధులతో బాధపడుతున్నాడని సిరిసిల్లలోని పలు ఆసుపత్రిలో చూపించి మందులు వాడుతున్నప్పటికీ ఆరోగ్యం మెరుగుపడలేదని ఇంటి పెరటిలో గల రేకుల షెడ్డులో ఉరివేసుకొనిఆత్మహత్య చేసుకున్నాడని కుటుంబీకులు తెలిపారు. మృతుడి కుమారుడు ప్రశాంత్ అందిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. మృతదేహానికి పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# అధికారులు రాజకీయ నాయకులకు తొత్తులుగా వ్యవహరించడం సిగ్గుచేటు

**సీతారాం ధూళిపాళ**

వాస్తవం : రాజేంద్రనగర్



కొంతమంది అధికారులు రాజకీయ నాయకులకు తొత్తులుగా వ్యవహరించడం సిగ్గుచేటని మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ... నెక్నాంపూర్ డివిజన్ పరిధిలోని పెద్ద చెరువులో కలుస్తున్న కలుషిత నీటి శుద్ధి విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ నీటిని ఇబ్రహీం బాగ్ చెరువుకు తరలించాల్సిందిగా కోరమన్నారు. ఈ పనుల కొరకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అమృత్-2 పథకం కింద 2.35 కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. పనుల ప్రారంభదశలో మున్సిపల్ డివిజన్ అధికారులు,ఇరిగేషన్,హైడ్రా అధికారులతో పాటు కాంట్రాక్టర్ ముందుండి పర్యవేక్షించే వారని సూచించారు. కానీ ప్రస్తుతం అసంబంధిత రాజకీయ నాయకులు, మణికొండ మాజీ మున్సిపల్ కౌన్సిల్ చైర్మన్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రమే పర్యవేక్షించడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. పనుల పర్యవేక్షణలో అసలు సిసలైన అధికారుల పత్తా లేదని పేర్కొన్నారు. రాజకీయ నాయకులకు తొత్తులుగా వ్యవహరిస్తూ కొంతమంది అధికారులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చట్టపరంగా ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కుంబగళ్ళ ధనరాజ్, గుట్ట మీది నరేందర్, అందే లక్ష్మణరావు, మల్లేష్ భానుచందర్, శ్రీధర్, షేషారిఫ్, సుమన్, దేవి ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయికి నారెడ్డి హియాన్ష్ రెడ్డి ఎంపిక




సీఎం కప్ సిద్ధిపేట జిల్లా అండర్--15 చెస్ పోటీల్లో ప్రథమ స్థానం..

మర్కుక్ : వాస్తవం

సీఎం కప్ క్రీడా పోటీలో సిద్దిపేట జిల్లా కేంద్రంగా శనివారం నిర్వహించిన అండర్--15 చెస్ పోటీల్లో మర్కుక్ మండలం గణేష్‌పల్లి గ్రామపంచాయతీకి చెందిన విద్యార్థి నారెడ్డి హియాన్ష్ రెడ్డి ప్రథమ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాడు. జిల్లాలోని పలు పాఠశాలల నుంచి ప్రతిభావంతులైన చెస్ క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీల్లో హియాన్ష్ రెడ్డి అద్భుతమైన మేధస్సు,వ్యూహాత్మక ఆటతీరుతో విజయం సాధించాడు. విజేతగా నిలిచిన హియాన్ష్ రెడ్డిని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి,మండల విద్యాధికారి వెంకట్రాములు అభినందించి,రాష్ట్రస్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. గైడ్ టీచర్ రామకృష్ణారెడ్డి, పీఈటీ రజని విద్యార్థి ప్రతిభను ప్రశంసిస్తూ, నిరంతర సాధనతో మరింత ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు.గ్రామస్థులు, ఉపాధ్యాయులు విద్యార్థి విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ, రాష్ట్రస్థాయిలో జిల్లాకు గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శ

మిర్యాలగూడ మాజీ శాసనసభ్యులు

నల్లమోతు భాస్కరరావు

వాస్తవం : మాడుగులపల్లి



మిర్యాలగూడ నియోజకవర్గం మాడుగులపల్లి మండల పరిధిలోని కల్వేలపాలెం గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కేసాని పూర్ణయ్య తండ్రి అయిన కేసాని సత్యనారాయణ ఇటీవల కాలం లో అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని మిర్యా లగూడ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు దృష్టికి తీసుకెళ్లడంతో గ్రామ శాఖ అధ్యక్షుడి కుటుం బాన్ని పరామర్శించడం జరిగింది అదేవిధంగా కంబాల గోపి కొద్దిరోజుల క్రితం బైక్ యాక్సిడెంట్‌లో గాయాలు అవడంతో పరామర్శించి అండగా ఉంటానని ధైర్యం చెప్పారు ఆయన వెంట ఎంపీపీ గౌరవ సలహాదారుడు పోకల రాజు, పొనుగోటి చొక్కా రావు,మండల పార్టీ అధ్యక్షుడు పాలుట్ల బాబయ్య,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి,మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు మారుతి వెంకటరెడ్డి,నాంపల్లి జగన్, మోహన్ రావు, నాంపల్లి గిరి, కేసాని శ్రీను తదితరులు ఉన్నారు.

# మహాశివరాత్రి జాతరకు సకల సదుపాయాలు

**అందుబాటులో సమాచారం.. అన్ని సేవలు**

**అన్ని మార్గాలు, రద్దీ ప్రదేశాలు, చోట్ల సైన్ బోర్డ్ లు ఏర్పాటు**

**క్యూలైన్లు ఇతర చోట్ల స్టీల్ గ్లాసుల్లో తాగునీటి వసతి**

**బేబీ ఫీడింగ్ సెంటర్ అందుబాటులోకి**

**బయో టాయిలెట్లు**

**దివ్యాంగులు, వృద్ధులకు సహాయంగా వీల్ చైర్లు**

**వాస్తవం : వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో మూడు రోజులపాటు నిర్వహించే మహాశివరాత్రి జాతర సందర్భంగా భక్తులకు మెరుగైన సేవలు అందుబాటులోకి వచ్చాయి. అన్ని చోట్లా పూర్తి సమాచారం ఏర్పాటు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జికలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రత్యేక ప్రణాళిక ప్రకారం జాతరకు వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఇప్పటికే అన్ని శాఖల అధికారులు ఆలయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇలా ప్రతి చోట జిల్లా అధికారిని ఇన్చార్జిగా నియమించారు. అలాగే జాతర పరిసర ప్రాంతాల్లో 10 హెల్ప్ డెస్క్‌లు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శనం, సౌకర్యాలు, పారిశుద్ధ్యం, భద్రత అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేశారు. ఈ ఏర్పాట్లపై ఇప్పటికే రెండు సార్లు సంబంధిత అధికారులతో జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ సమీక్ష సమావేశాలు నిర్వహించి, పలు కీలక సూచనలు చేశారు.బేబీ ఫీడింగ్ రూమ్‌చిన్న పిల్లలతో వచ్చే తల్లులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా బేబీ ఫీడింగ్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. ఈ గదుల్లో పరిశుభ్రమైన వాతావరణం, గోప్యత, కూర్చునే సదుపాయాలు కల్పించారు. తల్లులు ప్రశాంతంగా పిల్లలకు పాలు ఇవ్వడానికి ఈ సౌకర్యం ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది.దివ్యాంగుల, వృద్ధుల కోసం వీల్ చైర్లుదివ్యాంగ,వృద్ధ భక్తులు స్వామివారి దర్శనానికి సులభంగా చేరుకునేలా వీల్ చైర్ సౌకర్యం కల్పించారు. ప్రధాన ప్రవేశ ద్వారాలు, హెల్ప్ డెస్క్‌ల వద్ద వీల్ చైర్లు అందుబాటులో ఉండేలా సిబ్బందిని నియమించారు. అవసరమైన సహాయాన్ని వెంటనే అందించేలా చర్యలు తీసుకున్నారు. దాదాపు 100 వీల్ చైర్లు అందుబాటులో ఉన్నాయి.

**త్రాగునీటి కోసం స్టీల్ గ్లాసులు**

భక్తులకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించేందుకు ప్రత్యేకంగా స్టీల్ గ్లాసులను వినియోగిస్తున్నారు.ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఈ ఏర్పాటు చేశారు. అన్ని త్రాగునీటి కేంద్రాలు, క్యూ లైన్లలో గ్లాసుల శుభ్రతపై నిరంతర పర్యవేక్షణ ఉంటుంది.

**సూచిక బోర్డులు**

భక్తులు దారి తప్పకుండా దర్శన మార్గాలు, క్యూలైన్లు, మరుగుదొడ్లు, త్రాగునీటి కేంద్రాలు, హెల్ప్ డెస్క్‌లను సులభంగా గుర్తించేలా స్పష్టమైన సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. తెలుగులో బోర్డులు ఏర్పాటు చేసి భక్తులకు మార్గనిర్దేశం చేస్తున్నారు.

**హెల్ప్ డెస్క్**

భక్తుల సమస్యలు, సందేహాలకు వెంటనే స్పందించేందుకు 10 హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశారు. దర్శన సమయాలు,వసతి, వైద్య సహాయం,దివ్యాంగుల సదుపాయాలు తదితర సమాచారం ఇక్కడ పొందవచ్చని అధికారులు తెలిపారు.

**పారిశుధ్య నిర్వహణ**

పంచాయితీ, మున్సిపల్ శాఖల సమన్వయంతో దేవస్థానం పరిసరాలు, ప్రధాన రహదారులు, క్యూలైన్లు, మరుగుదొడ్ల వద్ద పారిశుద్ధ్య పనులను విస్తృతంగా చేపట్టారు. చెత్త తొలగింపు, శుభ్రపరిచే పనులు నిరంతరంగా కొనసాగించేలా ప్రత్యేక సిబ్బంది, వాహనాలను నియమించారు. 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారు.

**వైద్య శిబిరాలు**

భక్తులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. అత్యవసర చికిత్స, ప్రాథమిక వైద్య సేవలు, మందుల పంపిణీ కోసం వైద్యులు, సిబ్బందిని అందుబాటులో ఉంచారు. అనారోగ్యం, గాయాలు తదితర సమస్యలు తలెత్తిన వెంటనే చికిత్స అందించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.గుడి ఆవరణలో వైద్య సిబ్బంది,అగ్ని మాపక సిబ్బంది ఉన్నారు.









**కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షణ**

జాతర ఏర్పాట్లు, సౌకర్యాలను కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.సీసీ కెమెరాల సహాయంతో భక్తుల రాకపోకలు, క్యూలైన్లు, భద్రతా ఏర్పాట్లను సమీక్షిస్తూ, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే పరిష్కరించేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

**స్నానగదులు- బయో టాయిలెట్స్**

మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యంగా స్నాన గదులు ఏర్పాటు చేశారు. భక్తులకు సౌకర్యానికి బయో టాయిలెట్స్ ఏర్పాటు చేశారు.108 అంబులెన్స్, అగ్నిమాపక బృందాన్ని ఏర్పాటు చేశారు.జనరేటర్ సౌకర్యం కల్పించారు.

# ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా కమిటీకి ఘన సన్మానం

## ప్రజాస్వామ్యానికి నాల్గో స్తంభం జర్నలిజం

## ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్.ప్రభాకర్

వాస్తవం : ఉప్పల్

ఉప్పల్ ప్రెస్ క్లబ్ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా కమిటీ సభ్యులు నూతన అధ్యక్షుడు వడ్డేపల్లి కిషోర్ ఆధ్వర్యంలో,ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయన కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి, అభినందనలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో జర్నలిజం నాల్గో స్తంభంగా నిలుస్తుంది.ప్రజలకు నిజమైన, నిష్పక్షపాత సమాచారం అందించడం మాత్రమే కాదు,సమాజంలో జరుగుతున్న అన్యాయాలను వెలుగులోకి తీసుకురావడం కూడా మీడియా బాధ్యత. జర్నలిస్టులు ఎలాంటి ఒత్తిడులకు లోనుకాకుండా ధైర్యంగా ప్రజల తరపున నిలబడాలి అని పేర్కొన్నారు.ప్రజల



సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన కల్పించడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని తెలిపారు.ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి సంబంధించిన అంశాల్లో మీడియా ప్రతినిధులు నిర్మాణాత్మక సూచనలు చేయాలని కోరారు.ఉప్పల్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ చేపట్టే సేవా కార్యక్రమాలకు తన పూర్తి మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం క్లబ్ అధ్యక్షుడు సభ్యుల సమక్షంలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ బిజెపి అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా,మేడ్చల్ జిల్లా ఓబీసీ రేపు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు రాము ఫార్మసిస్ట్ కుటుంబానికి చేయూత

వాస్తవం : అందోల్

సెప్టెంబర్ 2023 లో ఫార్మసిస్ట్ గా జోగిపేట్ ఏరియా హాస్పిటల్ లో విధులలో చేరి దురదృష్ట వశాత్తు అనారోగ్యంతో మృతిచెందిన రాము గారి సతీమణి శ్రీమతి మంజుల కి వారి కూతురి పేరుమీద 1,50,000 రూపాయలు పోస్ట్ ఆఫీస్ ఫిక్స్ డిపాజిట్ చేసి, వైద్య విధాన పరిషత్ ఫార్మసిస్ట్ అసోసియేషన్ తరపున సంగారెడ్డి డి సి హెచ్ ఎస్ డా.షరీఫ్ సమక్షంలో అందించారు. అలాగే జోగిపేట హాస్పిటల్ సిబ్బంది ద్వారా 43,000 రూపాయలకు సంబంధించిన డిపాజిట్ పత్రాలు కూడా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. సౌజన్య అందించారు.కారుణ్య నియామకం ద్వారా వారి కుటుంబాన్ని ఆదుకోవలసిందిగా సంబంధిత అధికారులను కోరారు. అకాల మరణంతో కష్టంలో ఉన్న ఆ కుటుంబానికి



ఒకింత ఓదార్పు ఇవ్వాలన్న సంకల్పంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సహృదయంతో సహకరించిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఆరెవో డా. అశోక్,నర్సింగ్ సూపరింటెండెంట్లు శ్రీమతి పూలమాంబ,సునంద, ఫార్మసిస్ట్ యూనియన్ నాయకులు సోమమల్లన్న,పాండు, పరాబ్ కుమార్,రామారావు,శివకుమార్,సెల్వరాణి ,ఇంకా ఇతర హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాశివరాత్రి జాతరకు రేనోవేషన్ ఊసే లేదు

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

దక్షిణ కాశిగా పేరుగాంచిన సుప్రసిద్ధి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి పర్వ దినాన్ని పురస్కరించుకొని అత్యంత వైభవంగా నిర్వహించే వేడుకలకు అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంజాతర ఉత్సవాల సేవ కమిటీ (రేనోవేషన్) నేటికీ ఊసే లేదు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయంలో శ్రీ భీమేశ్వర దేవాలయంలో మహాశివరాత్రి జాతర సందర్భంగా ఈనెల 14, 15, 16 తేదీల్లో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు.గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి దశాబ్దాల క్రితం చైర్మన్, సభ్యులను నియమించారు.ప్రతి సంవత్సరం మహాశివరాత్రి జాతర మహోత్సవాన్ని విజయవంతం చేసేందుకు ఆలయ చైర్మన్,కమిటీ సభ్యులు,అధికారులు,ఆలయ అధికారులు సేవలు అందించారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్,సభ్యులను నియమించలేరు.మహాశివరాత్రి జాతర మహోత్సవానికి కేవలం రేనోవేషన్ కమిటీని ప్రతి సంవత్సరం ఏర్పాటు చేసి వచ్చే భక్తులకు సేవలు అందించేందుకు నియమించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయం చైర్మన్ రెండేళ్లు దాటిన కమిటీని వేయలేకపోయారు.మహాశివరాత్రి జాతర మహోత్సవానికి కాంగ్రెస్ పార్టీ కేవలం రేనోవేషన్ కమిటీని ఏర్పాటు చేశారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



ఆధ్వర్యంలో ఏడాదికోసారి మహాశివరాత్రి జాతర మహోత్సవానికి రేనోవేషన్ కమిటీ ఏర్పాటు చేశారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో శనివారం, ఆదివారం, సోమవారం నిర్వహించే మహాశివరాత్రి జాతర మహోత్సవానికి వచ్చే భక్తులకు నేటి వరకు రేనోవేషన్ కమిటీ ఏర్పాటు చేయలేకపోయారు.ఇదిలా ఉండగా మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రచారం, గెలుపు కు కౌన్సిలర్ లు, చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్ ఎన్నికలో బిజీగా ఉన్నారు.మహాశివరాత్రి జాతర మహోత్సవం విజయవంతానికి అధికారులు బాధ్యత వహిస్తున్నారు.

## అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు

తొగుట సీఐ లతీఫ్



వాస్తవం : దౌల్తాబాద్

మహా శివరాత్రి పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తొగుట సిఐ లతీఫ్ అన్నారు.దౌల్తాబాద్ మండల కేంద్రంలో శంభునిగుట్ట, దొమ్మాట, గాజులపల్లి గ్రామాల మధ్య కైలాసాపురం ఆలయ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతర,పండుగ సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగినంత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు.భక్తుల రాకపోకలకు ఆటంకం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టామని తెలిపారు.ప్రజలు సహకరించి శివరాత్రి పండుగను శాంతియుతంగా నిర్వహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఎస్సై అరుణ్ కుమార్,సర్పంచులు అనురాధ రమేష్,పంజ స్వామి,ఉపసర్పంచ్ ఆది బాలకృష్ణ,ఆలయ కమిటీ సభ్యులు,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## శివాజీ జయంతి ఉత్సవాలకు

# ఘనంగా ఏర్పాట్లు



వాస్తవం : కాటారం

ఈ నెల 19న జరిగే ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు కాటారం మండల కేంద్రంలో కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాలలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యుడు పవిత్రం శ్రీనివాస్ మాట్లాడుతూ ఛత్రపతి శివాజీ మహారాజ్ భారత చరిత్రలో గొప్ప వీరుడు, ప్రజాహిత పాలకుడని తెలిపారు. ధైర్యం, తెలివితేటలు, నాయకత్వ లక్షణాలతో పాటు మహిళల పట్ల గౌరవ భావం కలిగిన మహానుభావుడని పేర్కొన్నారు.జయంతి సందర్భంగా మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కాటారం సర్పంచ్ పంతకాని సడవలి సహా ఆదర్శనగర్, శ్రీపాద కాలనీ, గణేష్ నగర్ కాలనీ వాసులను ఉత్సవాలకు ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంతకాని సడవాలి,మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, కమిటీ సభ్యులు కొట్టే శంకరయ్య, పవిత్రం శ్రీనివాస్, ఉన్నం అంజయ్య, చీమల రాజు, గోనె మహేష్, మారగోని సంతోష్, కొట్టే సతీష్, పసుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.




# ఉన్నత విద్య సంస్థలో సమానత్వ నిబంధనలను తక్షణమే అమలు చేయాలి

**విశ్వవిద్యాలయంలో కుల వివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలి**

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు.ఎస్ రజినీకాంత్**

**వాస్తవం : సిరిసిల్ల**




విద్యాసంస్థల్లో యుజిసి సమానత్వ నిబంధనలను తక్షణ అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రజనీకాంత్ డిమాండ్ చేశారు.సిరిసిల్ల శనివారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ రజినీకాంత్ హాజరై మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినంక విశ్వవిద్యాలయాల్లో కుల వివక్షతతో విద్యార్థులు మానసికంగా ఇబ్బందులు పడుతూ చదువులకు దూరమైన పరిస్థితి ఉంది. కుల వివక్షతను అరికట్టడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు అదేవిధంగా ఉన్నత విద్యా సంస్థల్లో సమానత్వ ప్రోత్సాహానికి సంబంధించిన యుజిసి నిబంధనలను విద్యార్థులు సామాజికంగా అణగారిన వర్గాలు ఎన్నో సంవత్సరాలుగా సాగించిన పోరాట ఫలితంగా వెలువడిన చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రీసెర్చ్ స్కాలర్ రోహిత్ వేముల కులవ్యక్షతకు ఎదుర్కొని మరణించడం జరిగింది.ఎంతోమంది విద్యార్థులు విశ్వవిద్యాలయాల్లో కుల వివక్షతను ఎదుర్కొంటున్నారు.కావున ప్రభుత్వం పకడ్బందీగా నిబంధనలను అమలు చేయాలి యూజిసి నివేదిక ప్రకారం 118 శాతం కుల వివక్షపై ఫిర్యాదులు పెరిగినాయి ఈ వివక్షత వల్ల విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ్లకుండా ఆరు శాతం తగ్గాయి అని అన్నారు. అన్ని విశ్వవిద్యాలయాల్లో రోహిత్ వేముల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. రానున్న రోజుల్లో హైయర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా బిల్ దేశంలో అమలు అయితే పేద బడుగు బలహీన వర్గ విద్యార్థులు ఇంకా వివక్షతకు ఎదుర్కొంటారు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నూతన విద్యా విధానం 2020 ఐదు సంవత్సరాలు గడుస్తుంది ఈ ఐదు సంవత్సరాల్లోనే సంఘ్ పరివార్ అరాచకాలు పెరిగినయి టిస్ సెంట్రల్ యూనివర్సిటీ దళిత పరిశోధకుడి పై దాడి,ఇలా రోజు రోజుకు విద్యాలయాలలో వివక్షతో దాడులు పెరిగిపోతున్నాయి. కేంద్ర ప్రభుత్వం సమాజాన్ని సమాజాన్ని కుల ఆధారంగా విభజించే మనువాద సిద్ధాంతాలను వేగంగా రుద్దుతుంది.ఈ మధ్యకాలంలో వి బి సి ఏ బిల్లును తీసుకరవడమే ఉదాహరణ.విద్యాలయాల్లో వివక్ష తకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ పోరాడాలి అన్నారు.ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి గుండెల్లి కళ్యాణ్, మల్లారపు ప్రశాంత్,ఉపాధ్యక్షులు మనోజ్,సంజన, కడారి శివ పాల్గొన్నారు.

# బాలుడిని తీవ్రంగా గాయపర్చిన అంగన్ వాడీ టీచర్‌ని సస్పెండ్ చేయాలి

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు**

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**



ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్ గ్రామంలోని అంగన్ వాడీ కేంద్రం బాలుడిని గాయపరచిన అంగన్ వాడీ టీచర్ ని సస్పెండ్ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ అధ్యక్షులు మ్యాకల పర్శరాములు డిమాండ్ చేశారు.అంగన్ వాడీ కేంద్రంలో చిన్నారి విధ్వనిష్ కు తీవ్ర గాయాలు కావడం అత్యంత బాధాకరమని,ఆందోళనకరమని, చిన్నారి ప్రాణాపాయం తప్పినప్పటికీ, ఈ ఘటన అంగన్ వాడీ కేంద్రాల్లో భద్రతా లోపాలను బహిర్గతం చేసింది.పిల్లల భద్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యాన్ని సహించరాదు.ఈ ఘటనకు నైతిక బాధ్యత వహించాల్సిన అంగన్ వాడీ టీచర్ రాణిని వెంటనే సస్పెండ్ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరపున గట్టిగా డిమాండ్ చేశారు.విచారణ పూర్తయ్యే వరకు ఆమెను విధుల నుండి తప్పించి,పూర్తి స్థాయి దర్యాప్తు జరిపి నిజానిజాలు బయటపెట్టాలని,బాధిత చిన్నారికి ఉత్తమ వైద్యం అందేలా చూడడంతో పాటు, కుటుంబానికి తగిన న్యాయం జరగాలని, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని అంగన్ వాడీ కేంద్రాల్లో కట్టుదిట్టమైన పర్యవేక్షణ వ్యవస్థను అమలు చేయాలని, పిల్లల ప్రాణాల విషయంలో ఎటువంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను శనివారం మ్యాకల పర్శరాములు కలిసి పరామర్శించారు.చిన్నారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని కుటుంబానికి ధైర్యం చెప్పారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరపున పూర్తి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం మహిళా విభాగం నాయకురాలు పాల్గొన్నారు.

## యూరియా కోసం

# రైతులు ఆందోళన చెందవద్దు

**మండల వ్యవసాయ అధికారి వెంకటేష్**



**శంకరపట్నం : వాస్తవం**

యూరియా కోసం రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, యూరియా కి ఎలాంటి కొరత లేదని మండల వ్యవసాయ అధికారి జి వెంకటేష్ సూచించారు. శంకరపట్నం మండలంలో మొలంగూర్,తాడికల్, కొత్తగట్టు,ముత్తారం గ్రామాల్లో శనివారం పరిశీలించారు. మొబైల్ లింక్ లేని రైతులకు ఆయా గ్రామాల్లోని ఏ ఈ ఓ లు మొబైల్ యాప్ లో లింక్ చేసి యూరియా బస్తాల కోసం కృషి చేస్తున్నామని, రైతులు యూరియా కోసం ఎలాంటి ఆందోళన చెందకుండా అవసరమేరకు యూరియాను వరి పంటలకు ఉపయోగించాలని సూచించారు. రెండు రోజుల్లో 100 టన్నుల యూరియా మండలానికి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు మండల వ్యవసాయ అధికారి జి. వెంకటేశ్ తెలిపారు. ఈ పరిశీలనలో మాన కొండూరు ఏ డి ఏ శ్రీధర్,ఏ ఈ ఓ లు రాజ్ కుమార్,సునందపాల్గొన్నారు

# డ్రైనేజీ సమస్యకు పరిష్కారం



**వాస్తవం : రాజేంద్రనగర్**

అత్తాపూర్ సర్కిల్ తేజస్వి నగర్ కాలనీలో గత కొన్ని రోజులుగా మ్యాన్ హోల్ ఉప్పొంగి మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తుంది. ఇదే విషయాన్ని కాలనీవాసులు పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశారు.అయినా సమస్య పరిష్కారం కాకపోవడంతో కాంగ్రెస్ సేవాదళ్ అత్తాపూర్ డివిజన్ అధ్యక్షుడు మధుబాబు జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారితో మాట్లాడి సమస్యను పరిష్కరించారు.

# స్కూల్ యాజమాన్యాన్ని అభినందించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే

**వాస్తవం : జూబ్లీహిల్స్**

తెలంగాణ రాష్ట్ర ఐటీ సెంటర్ల ప్రాంతానికి దగ్గరగా ఉన్న కొండాపూర్ లోని కావూరి హిల్స్ ప్రాంతంలో ఉన్న కంగారు కిడ్స్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ లో శనివారం ఘనంగా నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమానికి స్కూల్ నిర్వాహకుల పిలుపుమేరకు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా వచ్చిన ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ కు శాలువాతో ఘనంగా సన్మానించారు స్కూల్ యాజమాన్యం.ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ను తిలకించారు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్ మాట్లాడుతూ విద్యతో పాటు విలువలు, సృజ నాత్మకత పెంపొం దించడంలో ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. విద్యా ర్థులు, ఉపాధ్యాయులు,తల్లిదండ్రులతో మమేకమై చిన్నా రులను ప్రోత్సహించిన ఎమ్మెల్యే పాఠశాల యాజమా న్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమం లో పాఠశాల యాజమాన్యం, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

